క్లుప్తంగా

ఘనంగా గంగపుత్ర దినోత్సవం



డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో మంగళవారం మత్స్య గంగపుత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గంగపుత్ర సంఘ ప్రతినిధులు జెండాను ఆవిష్కరించి నినాదాలు చేశారు. చెరువులు, చేపలపై పూర్తి హక్కు గంగపుత్రులకే ఉంటుందని పేర్కొన్నారు. మండల మత్స్యకార సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మీసాల గంగాధర్, రమేష్‌కుమార్, సుమన్, రవికుమార్, సభ్యులు సుదర్శన్, గంగాధర్, గోపి, గంగసాగర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

నేడు ధర్పల్లికి రేవంత్‌రెడ్డి రాక



ధర్పల్లి: ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ధర్పల్లి రానున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలోని మైదానంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడతారన్నారు. కాంగ్రెస్ నాయకులు మంగళవారం సభ ఏర్పాట్లను పరిశీలించారు.

రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయండి

ఇందల్వాయి: ధర్పల్లిలో నేడు జరిగే రేవంత్‌రెడ్డి భారీ బహిరంగ సభకు ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలని మండల కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. నవీన్ గౌడ్, కర్సం మోహన్, గంగాధర్, సుధాకర్, సంతోష్‌రెడ్డి, ఒడ్డె రాజు, లక్ష్మి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు బ్రాహ్మణ సంఘం మద్దతు



నిజామాబాద్ సిటీ: బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతున్నట్లు నిజామాబాద్ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు కిరణ్ దేశ్‌ముఖ్ తెలిపారు. నగరంలోని సంఘ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్‌తో బ్రాహ్మణులకు రాష్ట్రంలో గొప్ప గౌరవం దక్కిందని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. బ్రాహ్మణుల కోసం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కే ఓట్లు వేయాలని బీజేపీని తిరస్కరించాలని బ్రాహ్మణులకు పిలుపునిచ్చారు. సంఘ సభ్యులు సురేష్, ఘనాపాటి జ్యోషి మధుసూదన్ శర్మ, సంజీవ్‌శర్మ, అరవింద్ శర్మ, రమేష్ కులకర్ణి, వేణు, మునిపల్లి శేఖర్, లక్ష్మీనారాయణ భరద్వాజ్, వాసంతి పాల్గొన్నారు.

అవినీతి పార్టీలను ఓడించాలి



ఖలీల్‌వాడి: రాబోయే ఎన్నికల్లో అవినీతి, మతోన్మాద పార్టీలను ఓడించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ పేర్కొన్నారు. కోటగల్లిలోని ఎన్‌ఆర్ భవన్‌లో మంగళవారం ఎన్నికల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. కృష్ణ మాట్లాడుతూ.. నిరంకుశ, ఫాసిస్టు, మతోన్మాద విధానాలను అవలంబిస్తున్న బీఆర్‌ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీల అభ్యర్థులను ఓడించాలని, వారిని ఓడించగలిగే సమీప ప్రత్యర్థిని గెలిపించాలని కోరారు. నాయకులు ఆల్గోట్ రవీందర్, సుధాకర్, సాయగౌడ్, మురళి, గంగమల్లు, గోదావరి, సంధ్యారాణి, గణేష్, కిషన్, విటల్, కిరణ్, సాయిబాబా, మహేష్, రమేష్, లక్ష్మీకాంత్, అరుణోదయ, గంగారం, గౌరీ, నర్సక్క, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం



సిరికొండ: మండలంలోని తాటిపల్లి గ్రామంలో, గడ్కోల్ పుసలతండాలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాల గురించి వివరించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి భూపతిరెడ్డిని గెలిపించాలని వారు కోరారు. నాయకులు సంతోష్‌నాయక్, శివాజీనాయక్, బన్నాజీ, బాలరాజ్‌నాయక్, మోజీలాల్, అంబర్‌సింగ్, చందర్ నాయక్, లింబ్యా, నాసీలాల్, డాక్యా, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

‘మంచిప్ప’ ఆయకట్టుకు సాగునీరందిస్తాం

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



ప్రచార కార్యక్రమంలో నమూనా బ్యాలెట్‌లో కారు గుర్తును చూపిస్తున్న బాజిరెడ్డి



మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మంచిప్ప రిజర్వాయర్‌ను పూర్తి చేసి 1.84లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించి తీరుతానని బీఆర్‌ఎస్ రూరల్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శపథం చేశారు. ముంపు నిర్వాసితులకు మెరుగైన పరిహారమిచ్చి న్యాయం చేస్తామని ఇటీవల సీఎం కేసీఆర్ ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. మండలంలోని ఒడ్డెరకాలనీ, నర్సింగ్‌పల్లి, కాస్‌బాగ్ తండా, మంచిప్ప, కాల్‌పోల్, బైరాపూర్, అమ్రాబాద్, ఎల్లమ్మకుంట, బాడ్సి, ముల్లంగి, ఘన్‌పూర్ గ్రామాల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పూలమాలలు, మంగళహారతులతో బాజిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బాజిరెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కాగా మంచిప్పలో మున్నూరుకాపు, ఎస్సీలు, రజక, ముదిరాజ్, వడ్డెర, గిరిజన సంఘాలు బీఆర్‌ఎస్‌కు ఓటేస్తామని ఏకగ్రీవంగా చేసిన తీర్మాన కాపీలను బాజిరెడ్డికి అందజేశారు. అనంతరం బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేనివిధంగా మంచి కార్యక్రమాలు చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని హితవుపలికారు. మంచిప్ప ఊరు ఎక్కడికి పోదని, ఆ జిమ్మేదార్ నాదేనన్నారు. తాను ఎవరికీ భయపడబోనని, భూములు కోల్పోయే వారికి సీఎం కేసీఆర్‌తో మాట్లాడి న్యాయం చేస్తానని భరోసానిచ్చారు. రిజర్వాయర్ పూర్తయ్యాక చేపలపై పూర్తి హక్కు స్థానిక మత్స్యకారులకే ఇస్తామని, గ్రామంలో వెయ్యి ఇళ్లు ఇచ్చేందుకైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి మరోసారి బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, ఎంపీపీ లతా కన్నీరాం, నాయకులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు మొచ్చ శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీనర్సయ్య, శక్కరికొండ కృష్ణ, రామకృష్ణ, రాజు, ఒడ్డెం నర్సయ్య, నరేష్, శ్రీనివాస్‌రావు, ముత్యంరెడ్డి, అజీమ్, భూమయ్య, సిద్ధార్థ, రాములు, పాల్గొన్నారు.

అర్బన్‌లో బీజేపీని ఆశీర్వదించండి



నగరంలో కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న ధన్‌పాల్, బీజేపీ నాయకులు

- పార్టీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా

సుభాష్‌నగర్: అర్బన్‌లో బీజేపీని ఆశీర్వదించి గెలిపించాలని పార్టీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా ప్రజలను కోరారు. నగరంలోని 45వ డివిజన్ హనుమాన్ మందిరం నుంచి ధన్‌పాల్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటేయాలని ఓటర్లకు విజ్ఞప్తిచేశారు. ఆయా కాలనీల్లో ధన్‌పాల్‌కు మహిళలు, ప్రజలు మంగళహారతులు, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ధన్‌పాల్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు, డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇవ్వలేదన్నారు. పేదలకు మరోసారి మాయమాటలు చెప్పి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, దయచేసి బీఆర్‌ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని కోరారు. బీఆర్‌ఎస్ పదేళ్ల పాలన పూర్తిగా అవినీతిమయమైందని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. బీజేపీ పేదల పార్టీ అన్నారు. నాయకులు, కార్పొరేటర్లు బొబ్బిలి వేణు, గోపిడి స్రవంతిరెడ్డి, పంచరెడ్డి లావణ్య, న్యాలం రాజు, నాగోళ్ల లక్ష్మీనారాయణ, మెట్టు విజయ్, సుక్క మధు, కార్యకర్తలు పాల్గొన్నారు.

‘నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతా’





స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ.. ప్రచార కార్యక్రమంలో ప్రజలకు అభివాదం చేస్తున్న షబ్బీర్ అలీ

ఖలీల్‌వాడి: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నిజామాబాద్ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ అన్నారు. నగరంలోని గాజులపేట్‌లో మంగళవారం ఆయన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించి, ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరం చుట్టుపక్కల గ్రామాల నుంచి చాలామంది ప్రజలు షాపింగ్ చేసుకోవడానికి నిజామాబాద్‌కు వస్తారు. కానీ ఇక్కడి మార్కెట్‌లో ట్రాఫిక్‌తో ప్రజలు ఇబ్బందులతో షాపింగ్ చేసుకునే పరిస్థితి దాపురించిదన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో హామీ ఇచ్చిన మాస్టర్ ప్లాన్ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే, ప్రజల సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. నాయకులు కేశవవేణు, ఆకుల లలిత తదితరులు ఉన్నారు.

నాయీబ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం..

నగరంలోని సాయినగర్‌లో నాయీబ్రాహ్మణ సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో షబ్బీర్‌అలీ పాల్గొని, మాట్లాడారు. నాయీబ్రహ్మణులకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రతి ఇంటికి 200 యూనిట్లు కరెంటు ఫ్రీ, ఇంట్లో అర్హులైన వారందరికీ పెన్షన్లు, పెళ్లయిన ఆడపడుచులకు రూ.2500 చేయూత, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు.

కమ్యూనిస్టు పార్టీ మద్దతుతో కాంగ్రెస్‌కు మరింత బలం..

కమ్యూనిస్టు పార్టీ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని పార్టీ అర్బన్ అభ్యర్థి షబ్బీర్ అలీ అన్నారు. నగరంలోని రైస్ మిల్ ఫిట్టర్స్ యూనియన్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐటీయూసీ సభ్యులు తనకు మద్దతు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టు పార్టీలు కేసీఆర్ నియంత పాలనపై కలిసి పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్య, వైద్యం ఉచితంగా అందిస్తా



మాట్లాడుతున్న ధన్‌పాల్

నిజామాబాద్‌నాగారం: తనను అర్బన్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే పేదలకు ఇళ్లు ఇప్పిస్తామని, విద్య, వైద్యం ఉచితంగా అందిస్తామని నిజామాబాద్ అర్బన్ బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన మీట్ ద ప్రెస్‌లో కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. నగరంలో మౌలిక సదుపాయాలు లేవని, మిస్టర్ డెవలప్‌మెంట్‌గా చెప్పుకుంటున్న సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రణాళిక లేకుండా పనులు చేపట్టి ప్రజలను ఇబ్బందులకు గురిచేశారన్నారు. అర్బన్‌లో జరిగిన అవినీతిపై అధికారంలోకి రాగానే విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని వర్గా లు, అన్ని మతాలకు వివక్ష చూపకుండా బీజేపీ సర్కార్ సంక్షేమ పథకాలు అందజేస్తుందన్నారు. క్రీడలకు, క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తుందన్నారు. రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులపాలు చేశారన్నారు. ఇంటింటికీ ఉద్యోగం ఇస్తామని చెప్పిన కేసీఆర్ తన హామీని నిలబెట్టుకోలేదన్నారు. రాష్ట్రంలో బీజేపీ సర్కార్ వస్తుందని, డబుల్ ఇంజన్ సర్కార్‌తో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తామన్నారు.

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు



మాట్లాడుతున్న లింగంపల్లి లింగం

సుభాష్‌నగర్: బీఆర్‌ఎస్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, మార్పు కోరుకుంటున్నారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి లింగంపల్లి లింగం పేర్కొన్నారు. నగరంలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీకి పదేళ్లపాటు అధికారమిస్తే అభివృద్ధిని విస్మరించి విచ్చలవిడిగా దోచుకుందని, ఆ పార్టీకి మరోసారి అధికారమివ్వడం దండగ అన్నారు. దేశాభివృద్ధిపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధిలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలకు బుద్ధిచెప్పాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ధన్‌పాల్‌ను ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు క్లోం బాల్‌రెడ్డి, గడ్డం రాజు, రోషన్, కుమార్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురు యువకుల చేరిక



బీఆర్‌ఎస్‌లో చేరిన యువకులతో ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా



యువకులను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న బిగాల

నిజామాబాద్‌నాగారం: జిల్లాలోని పలువురు యువకులు బీఆర్‌ఎస్ పార్టీలో పెద్ద సంఖ్యలో చేరారు. ఇందూరు యువ గర్జన పేరిట నగరంలో మంగళవారం నిర్వహించిన బీఆర్‌ఎస్ యూత్ సభలో అర్బన్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా, ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. కవిత సమక్షంలో పెద్ద సంఖ్యలో యువకులు పార్టీలో చేరారు. రాకేశ్ బింగి, మున్నా, ఫన్నీ, సన్నీ గౌడ్, పవన్, సందీప్ చుక్క, వసీమ్, జాకి, జేకే సులేమాన్, ఇమ్రాన్, ఇర్ఫాన్, ఆసిఫ్, జహీద్, అహద్, షేజాన్, అజీజ్ తదితరులు బీఆర్‌ఎస్‌లో చేరారు. నాయకులు చిన్నూగౌడ్, రేహాన్ ఉన్నారు. అలాగే నిజామాబాద్ గూడ్స్ యూనియన్ అధ్యక్షుడు మోయిన్, సభ్యులు బిగాల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. నాయకులు సూదం రవి చందర్, దండు శేఖర్, సిర్ప రాజు పాల్గొన్నారు.

ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు..

తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవంతో పాటు, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ శుభాకాంక్షలను జిల్లా అధ్యక్షులు మెతుకు శివకుమార్ తెలిపారు. అలాగే రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్ ముదిరాజ్ బంధువులకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాల్లో ముదిరాజ్ మత్స్యకారులకు సభ్యత్వాలు ఇప్పించడానికి ఎంతో కృషి చేసినట్లు తెలిపారు.

బాజిరెడ్డికి మద్దతుగా కుటుంబ సభ్యుల ప్రచారం



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్, కలిగోట్, జక్రాన్‌పల్లి, మనోహరాబాద్ గ్రామాల్లో మంగళవారం బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ఆయన కుటుంబీకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బాజిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే సతీమణి వినోద, కుమారుడు అజయ్, కోడళ్లు విపంచి జగన్, దీపిక అజయ్, చెల్లెలు శారద, జక్రాన్‌పల్లి జెడ్పీటీసీ పాట్కురి తనుజా శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ విమల రాజు, సర్పంచ్ పుప్పాల శ్రీనివాస్, ఉపసర్పంచ్ రిత్విక్, రాజేశ్వర్, సుజాత, బాలాగౌడ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు..



ధర్పల్లి/ఇందల్వాయి: ధర్పల్లి, ఇందల్వాయి మండల కేంద్రాలతోపాటు ఆయా గ్రామాల్లో మంగళవారం బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని కోరారు. ఎంపీపీలు సారిక హనుమంతురెడ్డి, రమేష్ నాయక్, నాయకులు రాజుపాల్ రెడ్డి, చిన్నారెడ్డి, రాము, డీసీఎంఎస్ చైర్మన్ మోహన్, దాసు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక



సిరికొండ: మండలంలోని కొండూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఇల్తెపు రాజారెడ్డి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం పాటుపడాలని ఎమ్మెల్యే ఆయనకు సూచించారు. నాయకులు రొండ్ల నరేందర్‌రెడ్డి, నర్మల సుదర్శన్‌రెడ్డి, చెల్లెం లింబారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,400	వెండి (కిలో)	78,000
22 క్యారెట్స్	57,535	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	25	40	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	35	60
జీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	17	30
జిర్లినుకాయ	50	70	గోబిగడ్డ	20	40
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	50
వంకాయ	10	20	బీట్‌రూట్	30	60
పాలకూర	20	40	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	సప్త సాగరాలు దాటి -10.30,4.25 మంగళవారం -1.30,7.30, 10.20
స్క్రీన్-3	టైగర్-3(హిందీ)-10.30,1.30, 7.30,10.30 మా ఊరి పొలిమేర-2(తెలుగు)-4.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	టైగర్-3(హిందీ)-12.40,7.15 మంగళవారం(తెలుగు)-4.05,10.40
స్క్రీన్-2	టైగర్-3(హిందీ)-11.45,3.10, 6.35, 10.00
స్క్రీన్-3	జనం(తెలుగు)-11.00 సప్త సాగరాలు దాటి(తెలుగు)-1.50, 10.40 అన్వేషి(తెలుగు)-5.00 మై నేమ్ ఇస్ శృతి(తెలుగు)-7.50
స్క్రీన్-4	టైగర్-3(హిందీ)-10.05 స్పార్క్ లైఫ్(తెలుగు)-1.30, 10.30 మా ఊరి పొలిమేర-2(తెలుగు)-5.00 కోడా కోలా(తెలుగు)-7.50
దేవి	మా ఊరి పొలిమేర-2(తెలుగు)
నటరాజ్	టైగర్-3(హిందీ)
లలితామహల్	భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్	మంగళవారం(తెలుగు)

అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా..

- రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి



ముల్లంగిలో మాట్లాడుతున్న రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ భూపతిరెడ్డి

డిచ్‌పల్లి: రూరల్ ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి, చూపిస్తానని కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని ముల్లంగి(ఐ), ఘన్‌పూర్, డిచ్‌పల్లి స్టేషన్, గాంధీనగర్ కాలనీ, నడిపల్లి, ఖిల్లా డిచ్‌పల్లి గ్రామాల్లో మంగళవారం భూపతిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న బాజిరెడ్డి గోవర్ధన్ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను అన్ని రకాలుగా మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్ ఇస్తామన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నగేష్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు గ్యానాజీ అంజయ్యతో పాటు 30మంది యువకులు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. అమృతాపూర్ గంగాధర్, ముప్ప గంగారెడ్డి, సీహెచ్ నర్సయ్య, మునిపల్లి సాయారెడ్డి, తాహెర్‌బిన్ హందాన్, శ్రీనివాస్, గురడి నర్సారెడ్డి, వాసు, పిచ్చయ్య, లక్ష్మణ్, ఇబ్రహీం పాల్గొన్నారు.

షబ్బీర్‌అలీకి మద్దతుగా టీడీపీ



దుబ్బలో ప్రచారం చేస్తున్న నాయకులు

ఖలీల్‌వాడి: నగరంలోని దుబ్బ ప్రాంతంలో మంగళవారం కాంగ్రెస్ అర్బన్ అభ్యర్థి షబ్బీర్‌అలీకి మద్దతుగా టీడీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని, గ్యాస్ సిలిండర్ రూ.500కి ఇస్తారన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. నాయకులు వినోద్ కుమార్, రేంజర్ల సురేష్, నర్సింలు, రఫీక్ ఖాన్, అంబిక సత్యనారాయణ, లవంగ రాజు, నవతే నర్సయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గోపాష్టమి వేడుకలు



సుభాష్‌నగర్: నగరంలోని గోశాలలో మంగళవారం విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు దినేష్ ఠాకూర్ ఆధ్వర్యంలో గోపాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. 400 గోమాతలకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమానికి బీజేపీ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా కుటుంబ సభ్యులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేనేజర్ కృష్ణారావు, గోశాల కార్యదర్శి మాస్టర్ శంకర్, జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్, ఆనంద్, ధాత్రిక రమేష్, అరుణ్‌రెడ్డి, కోశాధికారి నాంపల్లి శేఖర్, ప్రణయ్, రామన్న, బంజా రమేష్, గంగాధర్, నరేష్ గౌడ్, దేశాయి గంగాధర్ పాల్గొన్నారు.